# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.06-04-2018.**

## <u>మానభంగం కేసులో సి.సి.ఎల్ బాలునకు రెండు సంవత్సరాలు సత్ప్రవర్తన నిమిత్తం స్పెషల్ హోమ్‌కు పంపడం జరిగింది</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ పరిధిలో 2016వ సంవత్సరంలో **క్రైం.నెం.57/2016 సెక్షన్ 376, (2) (1) ఐ.పి.సి, సెక్షన్ 4 ఆఫ్ పోస్కో యాక్ట్** కేసులో బాలునకు ఈ రోజు అనగా ది.06.04.2018న జువనైల్ జెస్టిస్ బోర్డు 2 సం॥ సత్ప్రవర్తన నిమిత్తం స్పెషల్ హోమ్‌కు పంపడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ పరిధి వీరంకి గ్రామంలో నివాసం ఉంటున్న ఒక బాలిక తన తల్లి దండ్రులు చిన్న తనంలో చనిపోవడం వలన తన తాతయ్య నాయనమ్మల వద్ద ఉండి చదువుకుంటుండగా బోడ్డివాని గూడెనికి చెందిన బాలుడు రెండు నెలల నుండి బాలిక వెంట పడి ప్రేమిస్తున్నానని వెంటపడగా అది నిజమని నమ్మి ఆ బాలిక అతనిని ప్రేమించినది ఈ క్రమంలో అతని ఫోన్ నెంబర్ ఇచ్చి ఫోన్‌లో మాట్లాడమనగా చెప్పగా ఆ బాలిక ప్రతి రోజు క్వాయిన్ బాక్సునుండి ఫోన్ చేసి మాట్లాడేది. ది.09.05.2016వ తేది బాలిక తాతయ్య మరియు అమ్మమ బందువుల పంక్షన్‌కు వెళ్ళారని ఆ బాలునకు చెప్పగా సాయంత్ర వాసవీ నగర్‌లోని ఎలిమెంట్రీ స్కూల్ వద్దకు రమ్మనగా ఆరోజు రాత్రి 07.00 గంటకు స్కూలు వద్దకు వెళ్ళగా ఆ బాలుడు తనను పెళ్ళి చేసుకుంటానని నమ్మ బలికి ఆమెను లోంగ తీసుకుని శారీరకంగా కలవడం జరిగింది. తరువాత వారిద్దరు అక్కడ కుర్చుని మాట్లాడు కొనుచుండగా వారి ఇంటి ముందు వ్యక్తి మరియు కొంత మంది వ్యక్తులు చూచి తన నాయనమ్మకు, తాతయ్యకు తెలియచేయగా సదరు విషయం గురించి ఆ బాలికను అడుగగా జరిగిన విషయం తన నాయనమ్మకు చెప్పడంతో ఆమె పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు ఎస్.ఐ శ్రీ సిహెచ్.నాగశ్రీనివాస్ గారు కేసు నమోదు చేయగా ఇన్‌స్పెక్టర్స్ శ్రీ మురళీ రామకృష్ణ గారు, శ్రీ.జి.వి.వి.సత్యన్నారాయణ గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా కేసులో బాలునిపై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ అమీద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 12 మంది సాక్షులను విచారించి జువనైల్ జెస్టిస్ బోర్డు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు ఈ రోజు అనగా ది.06.04.2018న బాలునకు 2 సం॥ సత్ప్రవర్తన నిమిత్తం విశాఖపట్నంలోని స్పెషల్ హోమ్‌కు పంపడం జరిగింది.

---xx---